కర్నూలు | నంద్యాల
వార్త
28 మార్చి , 2025 శుక్రవారం పేజీలు 4

## జడ్పీ కో ఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ పోటీ లేకపోవడంతో.. ఏకగ్రీవంగా ఎన్నిక

**కర్నూలు, మార్చి 27, ప్రభాతవార్తః**
జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు...గురువారం స్థానిక జిల్లా పరిషత్ సీఈఓ ఛాంబర్ లో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నిక కి సంబంధించి మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ నుండి ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ నామినేషన్ పత్రాలు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ స్టేట్ ఎలెక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నుకోవడానికి నోటిఫికేషన్ ఇవడం జరిగిందన్నారు.. అందులో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటల లోపు నామినేషన్లు తీసుకోవాల్సి ఉందన్నారు.. 10 గంటల లోపు కేవలం 1 నామినేషన్ మాత్రమే రావడం జరిగిందన్నారు.. సంబంధిత నామినేషన్ ను స్క్రూటినీ చేసి వాలిడ్ నామినేషన్ గా డిక్లేర్ చేయడం జరిగిందన్నారు..పోటీ ఏమి లేనందున జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ గా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ను ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ కి డిక్లరేషన్ ఫామ్ అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా..

**– మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, మార్చి 27, ప్రభాతవార్తః**
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు అదుకుయిన్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నరగరంలోని ఆయన కార్యాలయంలో 17 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. మల్లెపూరి వీరనారాయణకు రూ.27,493లు, నాటువ వీరాంజనేయులకు రూ.75 వేలు, ఉమావతి అనే మహిళ కుతురికి రూ.71,922లు, ఇండ్ల వెంకటరామయ్యకు రూ.32,324లు, నాగరకట్ట అబిదాబికి రూ.81 వేలు, వడ్ల యశోధకు రూ.48 వేలు, వి ప్రసాద్‌కు రూ.23,420లు, ఏ శోభారాణికి రూ.1,22,403లు, ఎం హారికరెడ్డికి రూ.52,833లు, షేక్ సుఫియాన్‌కి రూ.21,316లు, మరాటి షిండే శ్రీనివాసరావుకు రూ.30 వేలు, కనీజ్ ఫాతిమాకు రూ.1,27,786లు, పింజరి బషీర్ అహమ్మద్‌కు రూ.50,933లు, నారా లీలావతికి రూ.2,30,000లు, అడ్డెకుల శాంతరాజుకు రూ.29,162లు, జూటూరు పరమేశ్వరప్పకు రూ.1,25,523లు, పి వెంకట సుబ్బయ్యకు రూ. 2 లక్షల చెక్కులను మంత్రి టీజీ భరత్ బాధితులకు అందజేశారు. మొత్తం రూ.13,44,175 రూపాయల చెక్కులు అందించినట్లు తెలిపారు. అపద సమయంలో నియోజకవర్గ ప్రజలను అదుకున్న ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందకున్న వారు ముఖ్యమంత్రి, మంత్రి టీజీ భరత్ మేలులు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.



# ఉగాది మహోత్సవాలు.. వైభవంగా ప్రారంభం..!

- భృంగివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు
- మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు




**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి27, ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో ఐదురోజులపాటు జరిగే ఉగాది మహోత్సవాలు గురువారంనాడు ఆగమశాస్త్రానుసారం శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు దంపతులు, స్థానాచార్యలు (ఆధ్యాపక)అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు సంప్రదాయబద్ధంగా ఆలయ ప్రాంగణంలోని స్వామివార్ల యాగశాల ప్రవేశంతో ప్రారంబించబడ్డాయి. వేదపండింతులు వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వహించారు. అర్చకస్వాములు, వేదపండింతులు, స్థానాచార్యులు వారు లోక క్షేమాన్నికాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించారు. దినికే శివ సంకల్పం అనిపేరు. దేశం శాంతి సౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండింతు లు సంకల్పపఠనం చేసారు. తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. ఈ ఉత్సవాలల్లో క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవేక్షణలో, శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో నిర్వహించబడుతాయని చెప్పబడుతోంది. అందుకే యాగశాల ప్రవేశం తరువాత చండీశ్వరుని ప్రత్యేకంగా పూజాదికాలు జరిపించడం సంప్రదాయం. శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించిన తరువాత అదికారులు, అర్చకస్వాములు కంకణాలను ధరించారు. అదే విధంగా ఋత్విగ్వరణం, అఖండస్థాపన, రుద్రకలశ స్థాపన, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

**భృంగివాహనంపై దర్శనం ఇచ్చిన శ్రీస్వామిఅమ్మవార్లు:** ఈ ఉత్సవాలలో బాగంగానే ఈ సాయంకాలం స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను భృంగివాహనసేవపై వేంచేబు చేయించి విశేషంగా అలంకార మండపంలో పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత



ఆలయ మాడవీధుల్లో గ్రామొత్సవం నిర్వహించడం జరిగింది. భృంగివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన పనులలో ఏకాగ్రత లబిస్తుందని, పాపాలను హరించబడుతాయని చెప్పబడుతోంది.

**మహాలక్ష్మి అలంకారం:** ఉత్సవాల్లో బాగంగా గురువారంనాడు శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తికి మహాలక్ష్మి అలంకారం గ్రామోత్సవం జరిగింది. చతుర్భాజాలు గల ఈదేవిపై రెండు చేతులలో పద్మాలను, క్రింది చేతులలో కుడివైపున అభయ హస్తం, ఎడమ వైపు వరముద్రతో దర్శనం ఇచ్చారు. మహాలక్ష్మి స్వరూపిన్ని దర్శించడం వలన శత్రుబాధలు నివారించబడి, సకల శుబాలు కలుగుతాయని చెప్పబడుతోంది. గ్రామోత్సవంలో శంఖం, ఢమురుకం, జే గంట, కొమ్ము వాయిధ్యాం, కోలాటం, చెక్కభజన, జానపద పగటి వేషాల ప్రదర్శన, తప్పెట చిందు, కర్ణాటక జాంజ్, కర్ణాటక డోలు విన్యాసాలు, వీరగాసీ, జానపదడోలు, నందికోలుసేవ, కంచుడోలు మొదలైన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.



## ఉగాది మహోత్సవాలకు పటిష్ట బందోబస్తు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి27, ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న ఉగాది మహోత్సవాలకు ఏపి డిజిపి హరిష్‌కుమార్ గుప్తా ఐపిఎస్, ఆడిషనల్ డిజిపి మధుసూదన్‌రెడ్డి ఐపిఎస్, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపిఎస్, ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా ఐపిఎస్ వారి ఆద్వర్యంలో పటిస్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ ఉగాది మహోత్సవాలకు నంద్యాల, కర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాల నుండి 6 మంది డిఎస్పిలు, 40 మంది సిఐలు, 100 మంది సివిల్ పోలీసులు, 200 మంది ఎపిఎస్‌పి పోలిసులు మరియు 100 మంది స్పెషల్ పార్టి పోలిసులను బందోబస్తు విధులను నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయేగించడం సుమారు 800 సిసీ కేమేరాలు మరియు 3డ్రోన్స్‌తో శ్రీశైల పరిసర ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు క్రైమ్ పోలిసులను ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయలోకి ప్రవేశించు మార్గాలలో బాంబ్ డిస్పోజల్ టీమ్స్, క్యూలైన్స్ వద్ద భక్తులకు తనీఖీ చేసేందుకు డిఎఫ్‌యండి, హెచ్‌హెఛ్‌యండిలు ఏర్పాటు చేసారు. ఈ ఏర్పాట్లలో నంద్యాల ఏఆర్ ఆడిషనల్ ఎస్పి చంద్రబాబు, ఆత్మకూర్ డిఎస్పి రామాంజీనాయక్, శ్రీశైలం ఓన్‌టౌన్ సిఐ జి.ప్రసాదరావు పాల్గోన్నారు.



## బైరెడ్డి చేతులమీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**



ఆళ్లగడ్డ మండలంలోని పాతకందు కూరు గ్రామానికి చెందిన బి.క్రిష్ణవేణికి నంద్యాల ఎంపి డా.బైరెడ్డి శబరి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద మంజూరైన రూ.49,665 విలువగల చెక్కును మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డిరాజశేఖరరెడ్డి బాధితురాలికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాధితులు బైరెడ్డిశబరిని ఆశ్రయించారన్నారు. ఈమేరకు స్పందించిన ఎంపి ముఖ్యమంత్రికి వివరాలు అందజేయడంతో వెంటనే చెక్కును మంజూరు చేయగా తన చేతుల మీదుగా అందజేశానని తెలిపారు. వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేయించిన ఎంపి బైరెడ్డిశబరికి బాధితురాలు ధన్యవాదాలు తెలియజేశారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు పంపిణీ

**– రూ.2 లక్షల చెక్కును అందజేసిన ఇంఛార్జ్**



**మంత్రాలయం, మార్చి 27, ప్రభాతవార్త:**
ప్రభుత్వం మంజూరు చేసిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును టిడిపి ఇ ంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి గురువారం పంపిణీ చేశారు. కౌతాళం మండలం కుంబళనూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు సత్యరాజు గతకొంత కాలంగా కాలు ఆపరేషన్‌కుసంబంధించి బాధపడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న టిడిపి ఇంఛార్జ్ ప్రత్యేక చొరవ తీసుకొని సిఎం రిలీఫ్‌ఫండ్ నుండి రూ.2 లక్షలు మంజూరు చేయించారు. ఈ చెక్కును రాఘవేంద్రరెడ్డి బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు రాఘవేంద్రరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, కుంబళనూరు చిన్న, నాడగేని తాయన్న, మారుతి పాల్గొన్నారు.

## నంద్యాలలో మూడు వాటర్‌ప్లాంట్లు సీజ్

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణంలో సుమారు 120 వాటర్ ప్లాంట్లు ఉండగా నీటిపరీక్షలు నిర్వహించి మూడు మినరల్ వాటర్‌ప్లాంట్‌లలో నీరు కలుషితంగా ఉన్నట్లు గుర్తించి వాటిని గురువారం సీజ్ చేశారు. సీజ్ చేసిన వాటిలో ఎన్జీఓకాలనీ, సరస్వతీనగర్, సంజీవనగర్ మినరల్ వాటర్‌ప్లాంట్లు ఉన్నాయి. ప్రజలుఈ మినరల్ వాటర్‌ప్లాంట్ల నీటికి స్వస్తిపలకాలని అధికారులు సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు సురక్షితమైన నీటిని తాగాలని వారు కోరుతున్నారు.



## రంజాన్ ఇఫ్తార్ విందులో.. ఎంఎల్‌ఏ బుడ్డా

: పవిత్రమైన రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనాలు
: ప్రతి ఒక్కరు స్నేహ పూర్వకంగా కలసి మెలసి ఉండాలి

**ఆత్మకూరు, మార్చి27, ప్రభాతవార్త:**
సంప్రదాయ పండుగలు వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా కలసి మెలసి ఉండాలని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మక్క మస్జీదులో ఇఫ్తార్ విందుకు హాజరైయ్యారు. ముందుగా మైనార్టీ సోదరులు శాలువతో ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించుకోని ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ పండుగను మైనార్టీ సోదరులు పెద్దఎత్తున్న దేశ వ్యాప్తంగా జరుపుకోవడం హర్శించదగ విషయమన్నారు. దాదాపు 30రోజులు ఉపవాస ప్రార్థనాలు చేసి మైనార్టీ సోదరులు తమ భక్తిని చాటుకుంటారని తెలిపారు. ఉగాది పర్వదినం పండుగను జరుపుకోవడం మరో శుభపరిణామని తెలిపారు. ఒకే నెలలో రంజాన్, ఉగాది రావడం జరిగిందన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలు కలసి మెలసి ఉండి సంప్రదాయ పండుగలను నిర్వహించుకునే విదంగా ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా మెలగాలని వివరించారు. వీరి టిడిపి మైనార్టీ నాయకులు పెట్రోల్ బంకు బాష, పఠాన్ నాగూర్‌ఖాన్, నూర్‌బేగ్, శాలిపైల్వాన్, పస్పిల్ మున్నా, టిడిపి నాయకులు వంగాల శివరామిరెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు గౌస్‌లాజం, యూనుస్, అర్బన్ సిఐ రాము, ఎస్ఐ వెంకటనారాయణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నబిరసూల్, ఆర్ రవినాయక్, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, రాంమూర్తి, పాల్గోన్నారు.



## జామియా మసీదు ఇఫ్తార్ విందులో పాల్గొన్న.. మంత్రి టీజీ భరత్

**కర్నూలు హాస్పిటల్, మార్చి 27, ప్రభాతవార్తః**
నగరంలోని గడియారం ఆసుపత్రి సమీపంలో ఉన్న జామియా మసీదులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆయన ముస్లీం సోదరులతో కలిసి మసీదుకు వెళ్లారు. రోజా ఉపవాస దీక్షలు చేస్తున్నటువంటి ముస్లీం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం నిర్వహించిన ప్రార్థనలో పాల్గొన్నారు. రంజాన్ నెల ముస్లీంలకు ఎంతో పవిత్రమైందన్నారు. ముస్లీం సోదర సోదరిమణులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం గడ్డ వీధిలో టిడిపి నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు.




## హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించాలి

**: రంజాన్‌తోఫా పంపిణీ చేసిన మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవింద్రకిషోర్‌రెడ్డి**

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**
హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించాలని నంద్యాల మాజీ ఎంఎల్‌ఏ శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి సూచించారు. నంద్యాలలో గురువారం వైకాపా జిల్లా అధ్యక్షులు షేక్ అమీర్‌బాష ఆధ్వర్యంలో చీరెలు, రంజాన్‌తోఫా కిట్లను మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి పంపిణీ చేశారు. పట్టణంలోని రెండువేలమంది పేదముస్లిం కుటుంబాలకు చీరెలు, రంజాన్‌తోఫా కిట్లను ఉపాధ్యక్షులు దాల్‌మిల్ అమీర్, మాజీ ఎంఎల్‌ఏ శిల్పారవి అందజేశారు. ఈ సందర్భంగా శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా ప్రతి ఏటా అమీర్‌బాష మహిళలకు చీరెలు, రంజాన్ తోఫాకిట్లు అందించడాన్ని అభినందించారు. అమీర్‌ను ప్రజలు గుర్తు పెట్టుకోవాలని శిల్పారవిచంద్రకిషోర్‌రెడ్డి సూచించారు. ప్రజలకు శిల్పా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు దేశంసుధాకరరెడ్డి, సోమశేఖరరెడ్డి, దేవనగర్‌బాష, భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నతాధికారులతో సమీక్షించిన మంత్రి బిసి. జనార్దనరెడ్డి



**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**
మంగళగిరిలోని (ఐహెచ్‌సి కార్పొరేట్) బిల్డింగ్ నందు ఎపి మారిటైమ్ బోర్డు కార్యాలయంలో ఎపి మారిటైమ్ ఇన్‌ప్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేట్ లిమిటెడ్ శాఖ ఉన్నతాధికారులతో గురువారం రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి. జనార్దనరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్డు భవనాలు, మౌలికసదుపాయాల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మారిటైమ్ బోర్డు సిఇఓ ప్రవీణ్, ఆదిత్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాలోకేష్‌ను కలిసిన భూమాబ్రహ్మానందరెడ్డి

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**



ఉండవల్లిలో ఎపి రాష్ట్ర ఐటి, విద్యా శాఖమంత్రి నారాలోకేష్‌ను నంద్యాల మాజీ ఎంఎల్‌ఏ భూమాబ్రహ్మానందరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని పలు సమస్య లను పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి, పలుపనులను గురించి బ్రహ్మానందరెడ్డితో నారాలోకేష్ చర్చించారు.

## కొత్తూరులో ఉండి లెక్కింపు



**పాణ్యం మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీలెక్కింపు గురువారం గ్రూప్ టెంపుల్స్ జనార్ధన్ ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు రూ 15 లక్షల 37, వేల 50 రూపాయలు నగదు మూడు గ్రాముల బంగారు 475 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో మిలటరీసుబ్బారెడ్డి కృష్ణారెడ్డి వీరయ్య స్వామి శ్రీనివాస్ రెడ్డి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారులు అఖిల్ అప్రైజర్ బేతంచెర్ల మండలం భజన కృష్ణయ్య భక్త శివ బృందం గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## నంద్యాలలో పోలీస్‌స్టేషన్ ఎదుటే.. హిజ్రాల ఘర్షణ..!



**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**
నంద్యాల పట్టణంలో ఇరువర్గాలకు చెందిన హిజ్రాల మధ్య గురువారం ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణ ఎక్కడో కాదు నంద్యాల టుటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద చోటుచేసుకోవడం గమనార్హం. నడిరోడ్డుపై గొడవపడుతున్న హిజ్రాలను పోలీసులు అదుపుచేసే ప్రయత్నం చేశారు. టుటౌన్ సిఐ ఇస్మాయిల్, తాలుకా పోలీసులు ఘర్షణను నివారించేందుకు లాఠీలు పటాల్సి వచ్చింది. పట్టపగలు నడిరోడ్డుపై రాళ్లు పట్టుకుని సినీఫక్కీలో ఫైట్ చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే హిజ్రాలు రోడ్డుపైకి చేరి ఘర్షణకు దిగడానికి కారణాలు తెలియరాలేదు. పోలీసుల రంగప్రవేశంతో పరిస్థితి సద్దుమణిగింది. ఏమి జరుగుతుందోనని అనుకున్న ప్రజలు ఇరువర్గాలు గొడవను నిలిపివేయడంతో హమ్మయ్య అని ఊపిరిపీల్చుకున్నారు.



# కరాటేతో ఆత్మరక్షణ - మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్, మార్చి27, ప్రభాతవార్త:** విద్యార్థిని, విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతోపాటు శారీరక, మానసిక దృఢత్వం లభిస్తుందని బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణ శివార్లలోని నెహ్రూ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నందు గురువారం జెన్ షిటోరియో కరాటే డూ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ రాజారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి బీసీ రాజారెడ్డి మాట్లాడారు. నెహ్రూ స్కూల్‌తో తనకు గత 25 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉందన్నారు. నెహ్రూ స్కూల్ ఇంతగా అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం చైర్మన్ కోడూరు హరినాథరెడ్డి కృషి, పట్టుదలనే కారణమన్నారు. నెహ్రూ హైస్కూల్ నందు క్రీడలతోపాటు సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు విద్య ఒక్కటే ముఖ్యంకాదని లోకజ్ఞానం అవసరమన్నారు. లోకజ్ఞానం లేని విద్య వ్యర్థమన్నారు. తల్లిదండ్రుల అభిప్రాయాలను పిల్లల పై రుద్దడం సరైనదికాదన్నారు. పిల్లలను చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. పిల్లల్లో పోటీతత్వమనేది స్ఫూర్తిదాయకంగా ఉండాలి తప్ప మానసిక ఒత్తిడికి గురయ్యే విధంగా ఉండకూడదన్నారు. 140కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఒలంపిక్ పథకాలను సాధించే క్రీడాకారులు లేకపోవడం విచారకరమన్నారు. అనంతరం బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభచాటిన విద్యార్థులకు బీసీ రాజారెడ్డి చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు కోలా ప్రతాప్, నెహ్రూ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ హెచ్ఎం కోడూరు కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ కోడూరు రవితేజారెడ్డి పాల్గొన్నారు.



## తెదేపా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగల జరగాలి

**కార్యకర్తలకు తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ పిలుపు.**

**హోళగుంద మార్చి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త ఘనంగా జండా ఎగురవేసి పండగల జరుపుకోవాలని తెదేపా తాలూకా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ ఆదేశాల మేరకు తెదేపా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామస్థాయి నుండి చేసుకుని పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, యువ నాయకులు మిక్కిలినేని శ్రీనివాసులు, తోక వెంకటేష్ ,బగోడిరాముడు, మైనార్టీ నాయకులు కె.ఆదాం,అబ్దుల్ సుభాన్, మోయిన్ ,జాకీర్, ఎల్లార్తి మల్లికార్జున, జనసేన అశోక్, చిన్న, బిజెపి నాయకులు ప్రసాద్, చిదానంద, గజ్జహల్లి సర్పంచ్ తనయుడు గిరిమల్ల, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

**హోళగుంద పిహెచ్సి డాక్టర్ న్యూటన్ బిందు మాధవి**

**హోళగుంద మార్చి 27 ప్రభాతవార్త :** వేసవికాలంలో ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని పి.హెచ్ సి డాక్టర్ న్యూటన్ బిందు మాధవిలు అన్నారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని రోజు రోజుకు ఎండ తీవ్రత చాలా పెరుగుతుందని కావున మండల ప్రజలు అత్యవసరమైన పని ఉంటేనే బయటికి వెళ్లాలని లేకుంటే ఇంట్లో ఉంటే మంచిదని వారు సూచించారు రైతన్నలు ఉదయం ఐదున్నర గంటలకు తమ పొలాలకు పోయి 10 .30 లోపల ఇంటికి చేరుకోవాలని సూచించారు ఎండ తీవ్రతతో వడదెబ్బ గురికాకుండా చూసుకోవాలని వారు తెలిపారు తలనొప్పి, తల తిరగటం, తీవ్రమైన జ్వరం కలిగియుండటం మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి ఉన్నప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు: తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించాలన్నారు నెత్తికి టోపి పెట్టుకోవాలి లేదా రూమాలు కట్టుకోవాలిన్నారు ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు కలిపిన నీటిని త్రాగవలేను. ఓరల్ రీ హైడ్రేషన్ కలిపిన నీటిని త్రాగలాన్నారు వడదెబ్బకు గురి అయిన వారిని నీడగా ఉన్న చల్లటి ప్రాంతానికి వెంటనే చేర్చాలిన్నారు వడదెబ్బకు గురి అయిన వారిని తడిగుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండాలి. ఐస్ నీటిలో బట్టను ముంచి శరీరం అంతా తుడవవలెను, శరీర ఉష్ణోగ్రత 101 ఎఫ్ డిగ్రీస్ కంటే లోపునకు వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి వారు తెలిపారు



## తేనెటీగల పెంపకం - ఉపాధికి ఊతం

**కొత్తపల్లె, మార్చి 27, ప్రభాతవార్తః** వ్యవసాయంతో పాటు రైతులు తేనెటీగల పెంపకం దా ్వరా అధిక ఆదాయం పొందవచ్చని డాక్టర్ మోహన్‌రావు ప్రధాన శాస్త్రవేత్త కీటక శాస్త్రం మరియు అధిపతి వ్యవసాయ పరిశోధనస్థానం విజయరాయి అన్నారు. వారు గురువారం మండల పరిధిలోని పాలెం చెరువు గ్రామంలో ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏడురోజుల శిక్షణలో తేనెటీగల జాతులు, పెంపకం ద్వారా లభ్యమయ్యే ఉత్పత్తులు, మార్కెటింగ్ మెలకువల గురించి శిక్షణ నిర్వహించారు. అనుబంధ రంగాల్లోను రైతులు ముందుకు రావాలన్నారు. అనుకూలతలను బట్టి తేనెటీగల పెంపకాన్ని చేపట్టి ఆర్థికంగా భరోసా కల్పించేవిధంగా ఉచిత శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్తలు డా.కె అశోక్‌కుమార్, డా.కె మోహన్, విష్ణువర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా మధుబాబు

**పత్తికొండ,మార్చి 27,ప్రభాతవార్త:** పత్తికొండ బార్ అసోసియేషన్ ఎన్నికలలో 28 ఓట్ల మెజార్టితో వై.మధుబాబు గెలిచారు. గురువారం పత్తికొండ పట్టణంలోని జూనియర్ సవిల్ కోర్టు ఆవరణంలో ఉన్న బార్ అసోసియేషన్ కార్యలయంలో ఉదయం ఎన్నికల అధికారి మైరాముడు ఆధ్వర్యంలో అధ్యక్ష మరియు ఫ్యానల్ ఎన్నికకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న 97 మంది న్యాయవాదులలో 91 మంది తమ ఓటును సద్వినియయోగం చేసుకున్నట్టు ఎన్నికల అధికారి తెలిపారు. సాయంత్రం అయిదు గంటల తరువాత ఓట్ల లెక్కింపు అనంతరం ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా వై.మధుబాబు, ఉపాధ్యాక్షులుగా జె.రవికుమార్, జనరల్ సెక్రటరిగా జి.బాస్కర్, ట్రెజరర్‌గా ఎస్.బి.సూరజ్‌నబీ, లైబ్రెరి జాయింట్ సెక్రటరరీగా ఎం.నరసరావు, గెలిచినట్లు ఎన్నికల అధికారి మైరాముడు తెలిపారు. అనంతరం ఎన్నిక అధికారి నుండి డిక్లరేషన్ అందుకున్న నూతన అసోసియేషన్ కార్యవర్గం. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారులు జెట్టంగిరాజు, నెట్టేకల్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్

**ఆలూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త**

ఎండవేడిమి తీవ్రత అధికం కావడంతో ప్రజలు, ప్రయాణికులు తాగునీటికి ఇబ్బందిపడకుండ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అరుణాదేవి తెలిపారు. గురువారం స్థానిక చెక్‌పోస్టు వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రంను ఆమె ప్రారంభించి బాటసారులకు నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లీంలకు ఇఫ్తార్ విందు

**తుగ్గలి,మార్చి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కడమకుంట్ల గ్రామంలో గురువారం రాత్రి స్తానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, మాజీ సర్పంచ్ ఊటకంటి సునీత, ఊటకంటి అమర్నాథ్‌రెడ్డి, మాజీ ఎం.పి.టి.సి.రామాంజనేయులు,ఎం.పి.టి.సి.ఆవుల ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు రమేష్, రాజశేఖర్‌లకు ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సంధర్భంగా వైసిపి నాయకులు మాట్లాడుతు ముస్లీంలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని అన్నారు. అల్లా ఆశీస్సులు అందరికి ఉండాలని ఆయన కోరారు. అనంతరం ముస్లీం సోదరులతో ఆలింగనం చేసుకొని, హిందూ ముస్లీంలు భాయి భాయి అంటు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు పెద్దబాష, హాజరత్, అలాబకాష్, చాంద్‌బాష, మాబాష తదితరులు పాల్గొన్నారు.

## భారీ బందోబస్తు నడుమ గ్రామపంచాయతీ వేలం పాటలు

**చాగలమర్రి, మార్చి 27, ప్రభాతవార్త :** చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ వేలం పాటలు భారీ పోలీసుబందోబస్తు నడుమ డిఎల్‌పిఓ రాంబాబు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. 22025-2026నకు సంబంధించిన వేలంపాటలు అధికారుల సమక్షంలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఇఓ తాహెర్‌హుస్సేన్ మాట్లాడుతూ బస్టాండు గత ఏడాది రూ. 5,35,000 కాగా ఈ ఏడాది రూ.10,50,000, వారపు సంతమార్కెట్ గత ఏడాది రూ.1,81,000 కాగా ఈ ఏడాది రూ. 2,62,000, కబేలా గత ఏడాది రూ. 92,000 ఉండగా ఈ ఏడాది రూ.1,20,000, దినమార్కెట్ గత ఏడాది రూ.70వేలు ఉండగా ఈ ఏడాది రూ.1,21,000, రూము గత ఏడాది రూ.6,040 కాగా ఈ ఏడాది రూ.7,500, రూము గత ఏడాది 8,500 కాగా ఈ ఏడాది రూ.22,000, రూము గత ఏడాది రూ.2,870 కాగా ఈ ఏడాది రూ. 4,500, రూము గత ఏడాది 2,870 కాగగా ఈ ఏడాది రూ. 4,500, ఐదవ రూము గత ఏడాది రూ. 1,920 కాగా ఈ ఏడాది రూ.2,900, ఆరవరూము గత ఏడాది రూ. 2,580 కాగా ఈ ఏడాది రూ.4,550, ఏడవ రూము గత ఏడాది రూ. 1,330 కాగా ఈ ఏడాది రూ.2,300, గత ఏడాది రూ.540 కాగా ఈ ఏడాది రూ.1300, ప్లాట్‌ఫారం 1 గత ఏడాది రూ. 1000కాగా ఈ ఏడాది రూ. 1600, రెండవ ప్లాట్‌ఫాం గత ఏ డాది రూ. 960కాగా ఈ ఏడాది రూ. 1200కు వేలం పాట ద్వారా దక్కించుకున్నారన్నారు. 2024-2025కు సంబంధించి 10,10,600 ఆదాయం రాగా 2025-26కు సంబంధించి రూ.16,11,700వచ్చిందన్నారు. ఈ వేలం పాటలో ఎలాంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండ ఆళ్లగడ్డరూరల సిఐ మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు సురేష , వెంకటేశ్వర్లు, ఎఎస్ఐ నబీరసూలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు

## ఆర్థిక అభివృద్ధికి ప్రణాళికలు వేసుకోవాలి.

**: జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి**

**పాణ్యం మార్చి 27 ప్రభాతవార్త :** 2025-26 సంవత్సరానికి గాను స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులు మరియు జీవనోపాధి ప్రణాళిక తయారు చేయు విధానంపై ఈరోజు పాణ్యం మండల మహిళా సమాఖ్య నందు పది మండలాల ఏపీఎంలు మరియు సీసీలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏపీఎం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి హాజరై మన రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే ప్రతిష్టాత్మకంగా మహిళల్ని ఆర్థికంగా అభివృద్ధి పరచాలని, అటువంటి ముఖ్యమైన ఉద్దేశంతో వారికి జీవనోపాధి కల్పించేటటువంటి అవకాశాన్ని ఇచ్చింది. వాటిని గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బంది ప్రతి ఒక్కరు ఖచ్చితంగా సరైన సమాచారంతో వారి యొక్క వ్యక్తిగత కుటుంబ వివరాలను యాప్ లో నమోదు చేసి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.. మధ్యాహ్న భోజనం తర్వాత హాజరైనటువంటి మండలాల సిబ్బంది ఒక్కొక్కరు ఒక్కొక్క గ్రూపు దగ్గరికి వెళ్లి యాప్ ఏ విధంగా ఎంట్రీ చేయాలి సభ్యుల యొక్క ఆర్థిక ప్రణాళికలు ఏ విధంగా తయారు చేయాలి అనేటువంటి విషయంపై ఫీల్డ్ స్థాయిలో గ్రూపుల వారీగా అయి ఒక్కొక్క మండలం వారు ఒక్కొక్క గ్రూప్ దగ్గరికి వెళ్లి పదిమంది సభ్యులకు సంబంధించి ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు.. ఈ కార్యక్రమంలో అన్ని మండలాలకు సంబంధించిన సీసీలు ,ఎల్సీ హాజరు కావడం అయ్యారు. చివరగా ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవడానికి వినియోగించుకోవాలని కోరారు.



## పెద్దమరివీడు గ్రామ వాసికి తమిళనాడు డాక్టరేట్ పట్టా

**గోనెగండ్ల, మార్చి, 27, ప్రభాతవార్త**

గోనెగండ్ల మండలం పెద్దమరివీడు గ్రామానికి చెందిన ఈడిగ లింగప్ప తమిళనాడు లోని సవిత యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాను తీసుకున్నాడు.ఆయన స్నేహితులు అందించిన సమాచారం మేరకు పెద్దమరివీడు గ్రామానికి చెందిన ఈడిగ హనుమన్న కుమారుడు ఈడిగ లింగప్ప గత కొంత కాల ంగా హైదరాబాద్‌లోని మాల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా మరియు హెచ్‌వోడిగా విధులు నిర్వహిస్తున్నాడు.అయితే తమిళనాడు రాష్ట్రంలోని సవిత యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్,రీచర్స్ ఇన్ ఐడెంటిపికేషన్ ఆఫ్ బో న్యూజింగ్ ఎంఆర్ఐ మరియు క్లాసిఫికేషన్ యూజింగ్‌టెక్ని పైన పరిశోదలను 2024 డిసెంబరు 7 తేది వరకు చేశాడు.దీంతో 2025 మార్చి 18న యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ వీరయ్య చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నాడు.దీంతో గురువారం పెద్దమరివీడు గ్రామంలో ఈడిగ లింగప్ప కుటుంబసభ్యులు,స్నేహితులు మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## తాగునీటికి ఇబ్బందులు రాకూడదు

**-మంత్రాలయం ఇంఛార్జ్ ఎంపిడిఓ రాధ**

**మంత్రాలయం,మార్చి 27,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇంఛార్జ్ ఎంపిడిఓ రాధ అధికారులతో అన్నారు.గురువారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో పర్యటించారు. సచివాలయాన్ని తనిఖీ చేశారు.గ్రామంలో ఉన్న తాగునీటి ట్యాంకులను పరిశీలించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైన తరుణంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రజలనుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూడాలన్నారు. గ్రామంలోని ఆర్ఓప్లాంట్‌ల ద్వారా ప్రజలు తాగునీటిని డబ్బులకు కొని తెచ్చుకుంటున్నట్లు తెలిపారు.త్వరలోనే జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు.వీరివెంట ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వెంకటరాముడు,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, మేకల నారాయణ తదితరులు ఉన్నారు.

## ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కంచర్ల గోవిందరెడ్డి

**బార్ అసోసియేషన్ కార్యదర్శిగా బ్రహ్మసాని శివశంకర్**

**ఆత్మకూరు,మార్చి27,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణం కోర్టు ఆవరణంలో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు కలసి నూతన అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆత్మకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ మేజర్ గ్రామ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డిని ఎంపిక చేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శిగా బ్రహ్మసాని శివశంకర్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ న్యాయ సమస్యలు పరిష్కరించే విదంగా ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే విదంగా ముందుంటామని గుర్తు చేశారు. న్యాయవాదుల సమస్యలపై కృషి చేసే విదంగా ముందుంటామని వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపిక కావడంపై పలువురు స్నేహితులు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు, శ్రేయోభిలాసులు ప్రత్యేకాభినందనలు తెలియజేశారు.





## కర్నూలు ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి

**దేవనకొండ, మార్చి27, ప్రభాతవార్త;** అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఇంటర్మీడియెట్ బోర్డు అధికారి, కర్నూలు ఆర్ఐవో గురవయ్యశెట్టిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మధు, భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం గాకముందే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రయివేట్, కార్పొరేట్ కళాశాలలు అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రంగురంగుల కరపత్రాలు, భారీ హోర్డింగ్‌లు పెట్టి ప్రచారాలు, ప్రసారాలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్య పెడుతున్నారన్నారు. అడ్మిషన్ ముందు ఒక ఫీజు, అడ్మిషన్ తర్వాత ఇంకొక ఫీజు వసూలు చేస్తూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. దీనిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ఐఓ గురువయ్యశెట్టిపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు భరత్, సురేంద్ర, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

**గోనెగండ ్ల,మార్చి,27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు.మండల పరిధిలోని గంజహల్లి గ్రామ సమీపంలో ఉన్న హంద్రీనది నుంచి అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను గోనెగండ్లకు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో గోనెగండ్లలో కాపుకాచి అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టు కోని సీజ్ చేయడమే గాక ట్రాక్టర్ యజమాని షేక్షావలిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.ఈ సందర్భంగా సీఐ విజయభాస్కర్ మాట్లాడుతూ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గోనెగండ్ల మండలం లోని ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ లేదని ఈ ప్రాంతంలో ఉన్న వారు ఇసుక కావాలంటే కోసిగి మండలం గుడిక ంబాల నుంచి అధికారుల అనుమతితో తీసుకోవాచ్చునని అన్నారు.అంతేగాని హెచ్ కైరవాడి,గంజహల్లి,తిప్పనూరు,వేముగోడు,పుట్టపాశం,గ్రామాల దగ్గర ఉన్న హంద్రీనదిలో అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.గత వారం రోజుల క్రితం గంజహల్లి హంద్రీనది.తిప్పనూరు హంద్రీనది దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌లను సీజ్ చేశామని తెలిపారు.మండలంలోని హంద్రీనది గ్రామాలలో ఇసుక ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని సీఐ తెలిపారు.

## ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

**ఉయ్యాలవాడ, మార్చి 27, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని అర్‌పాంపల్లి, కొండుపల్లి గ్రామాల్లో ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకెవైసీ చేయించుకోవాలని గ్రామ అగ్రికల చ్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాంపల్లె, కొండుపల్లి గ్రామాల్లోని రైతులు పంట నమోదు చేయించుకోకుండా చాల నిర్లక్ష్యం వహిస్తున్నారు. పంటనమోదు చేయించుకోకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు అనర్హులు అవుతారని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధరకు దూరం అవుతారని ఇప్పటికైనా పంటనమోదు చేయించుకోకపోతే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మార్చి నెలాఖారులోపు పంట నమోదు చేయించుకోవాలని గ్రామ అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు.

## గాదిలింగేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా నెలపూజ

**హోలహర్వి, మార్చి27, ప్రభాతవార్త;** మండలంలోని గూళ్యం గ్రామంలో కొలువై ఉన్న గాదిలింగేశ్వరస్వామి జోడు రథోత్సవ ఉత్సవాల సందర్భంగా గురువారం నెలపూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, జలాభిషేకం, గణపతిపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి మంగళహారతులు, నందికోలు ఖడ్గ ప్రదర్శన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెలపూజ సందర్భంగా ఆంధ్ర, కర్ణాటక గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## ఉగాది అంటే తెలుగు సంవత్సరానికి ఆరంబం

**కోవెలకుంట్ల, మార్చి 27,ప్రభాతవార్త :** ఉగాది పండుగ అంటే యుగానికి అది అని దేవుని చేత అదివారము సృష్టించి ఏర్పడిందని అచార్యప్రబోదానంద సేవాసమితి అద్యక్షులు డాక్టరు జనార్దన్, ఉపాద్యాక్షులు రామ సుబ్బారెడ్డిలు అన్నారు. అచార్చ ప్రబోదనంద యోగేశ్వర దివ్యఆశీస్సులతో ముద్రించిన తెలుగు క్యాలెండరును గురువారమ ప్రముఖులచేత అవివిస్కరించారు. అందులో బాగంగా టౌన్ సిఈఓ కృష్ణమూర్తి, స్టేట బ్యాకు, యూనియర్ బ్యాంకు, అంధ్రప్రగతి బ్యాంకు,యాక్సిస్ బ్యాంకు,హెచ్‌డిఎఫ్,సి బ్యాంకు, గవర్నమెంటు స్కూలుప్రవేటుస్కూళ్ళు సంస్దలకు చెందిన ప్రముఖులతో క్యాలెండరును అవిస్కరించారు.



## లేప్రోసి వ్యాధిగ్రస్థులకు వివక్షత లేని అందరితో సమానమైన సేవలు అందించాలి

**కర్నూలు హాస్పిటల్, మార్చి 27, ప్రభాతవార్తః** లేప్రోసి వ్యాధిగ్రస్థులకు వివక్షత లేని అందరితో సమానమైన సేవలు అందించాలని డాక్టర్ ప్రదీప్‌కుమార్ నాయక్ ప్రతే ్యక పర్యవేక్షణ అధికారి జాతీయ మానవహక్కుల కమిషన్ వారు పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం నందు డాక్టర్ ప్రదీప్‌కుమార్ నాయక్ జాతీయ మానవహక్కుల కమిషన్ ఢిల్లీ వారి అధ్యక్షతన జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ లేప్రోసి వ్యాధిగ్రస్థులకు సంబంధించిన సేవలు మరియు వారి హక్కులపై జిల్లా సమన్వయ కమిటీ అధికారులతో చర్చించి వారి వారి శాఖపరంగా ఎటువంటి సేవలు అందిస్తున్నారు ఇంకా మెరుగైన సేవలు అందించడానికి వాటికి సంబంధిచిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ (ఎస్ఎల్ఈపి) డా.సాగర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పి శాంతికళ, జిల్లా కుష్టు, ఎయిడ్స్, టిబి అధికారి డా.ఎల్ భాస్కర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, డా.మాధవి, డా.నాగేశ్వర్‌రావు, డా.పద్మజ, డా.శైలేష్‌కుమార్, డా.మల్లిఖార్జునరెడ్డి, డా.చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారం కోసమే రీ సర్వే

**- డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి**

**హోలహర్వి, మార్చి27, ప్రభాతవార్త;** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రబుత్వం రీ సర్వే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని పచ్చారపల్లి గ్రామంలో రీ సర్వేపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూముల రీ సర్వేను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. రీ సర్వేలో భాగంగా రైతుల భూ సరిహద్దులు చూపించి, భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ భూములను గుర్తించడం జరిగిందన్నారు. రైతులు రీ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రావణభార్గవి, డిప్యూటీ తహసీల్దార్ బ్రహ్మయ్య, వీఆర్వోలు రాఘవేంద్రస్వామి, సతీష్, లింగప్ప, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.



## సమాచారహక్కు చట్టమును నిర్వీర్యం చేస్తున్న అధికారులు

**- ఎంఆర్‌పిఎస్ ఆలూరు తాలుకా ఉపాధ్యక్షులు బండారినరసప్ప**

**ఆలూరు రూరల్, మార్చి 27, ప్రభాతవార్త**

సమాచార హక్కు చట్టాన్ని అధికారులు నిర్వీర్యం చేస్తున్నారని ఎంఆర్‌పిఎస్ ఆలూరు తాలుకా ఉపాధ్యక్షులు బండారినరసప్ప అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ జనవరి 2025న పౌరసమాచార అధికారి అయిన పంచాయతీ కార్యదర్శికి సమాచారం కోరిన ఆయన నిర్లక్ష్యపు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. మొదటి అప్పిలేట్ అధికారి అయిన ఆలూరు ఎంపిడిఓకు ఈనెల 5న సరైన సమాచారం ఇవ్వాలని కోరామన్నారు. హులేబీడు గ్రామపంచాయతీలో ప్రజాధనాన్ని వృధా చేశారనే విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగితే ఎక్కడ బయటపడుతుందో అని తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. అధికారులు పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు..



## మహమ్మద్ మృతికి మాజీ ఎంఎల్‌సి సంతాపం

**చాగలమర్రి, మార్చి 27, ప్రభాతవార్త**

చాగలమర్రి పట్టణానికి చెందిన వైకాపా నాయకులు జాపర్‌వలి కుమారుడు టోల్‌ప్లాజా ఉద్యోగి మహమ్మద్(39) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌సి గంగులప్రభాకరరెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మృతుడి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి బాబులాల్, ఉపసర్పంచ్ సోహెల్, ఉపాధ్యక్షులు రఫీ, వైకాపా నాయకులు చక్రంబీడి షబ్బీర్, షఫీ, గౌస్, సర్పంచ్ గోవిందయ్య, ప్రచారకార్యదర్శి పెయింటర్ రఫీ, సిద్దిక్, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా వల్ల వచ్చు అనర్థాలపై అవగాహన

**కర్నూలు హాస్పిటల్, మార్చి 27, ప్రభాతవార్తః** నాటుసారా వల్ల వచ్చు అనర్థాల గురించి ఎక్సైజ్ అధికారులు అవగాహన కల్పించారు. గురువారం కల్లూరు మండలం గొల్లపల్లి తాండలో నాటుసారా తయారీదారులపై బైండోవర్ల గురించి వివరిస్తు గ్రామ సభ నిర్వహించి నాటుసారా వలన వచ్చు అనర్థాల వివరించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ చంద్రహాస్, ఎస్ఐ నవీన్‌బాబు, సిబ్బంది చంద్రపాల్ మధు కానిస్టేబుల్ నందీశ్వర్‌రెడ్డి హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య కానిస్టేబుల్ పాల్గొన్నారు. అనంతరం బంగారుపేట నాటుసారా తయారీదారులపై పాత కేసులు ఉన్నటువంటి వారిపై 4గురిపై బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగింది.



## ఉప సర్పంచులుగా ఎన్నిక అయిన శాకీరా, సరస్వతి

**ఆలూరు,మార్చి 27,ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలోని మొలగవల్లి, వెలమకూరు పంచాయితీల్లో జరిగిన ఉప సర్పంచ్ ఉప ఎన్నికల్లో శాకీర, సరస్వతి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. దీంతో గురువారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నేత గిరిమల్లేష్‌గౌడ్ మాట్లాడుతు టిడిపి ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సహాకారంలో రెండు పంచాయితీల్లో ఉప సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎన్నిక అయయే ందుకు కృషి చేసిన సర్పంచులు మోహాన్‌రాజ్, బాస్కర్‌లను స్తానిక కూటమి నాయకులను ఆయయన అభినంధించారు. ఇదే ఉత్సాహంతో స్తానిక ఎన్నికల్లో అన్ని గ్రామాలలో టిడిపి కూటమి అభ్యర్థులు బిజయఢంకా మోగి స్తారని, సి.యం.చంద్రబాబు సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాంనాథ్‌యాదవ్,మండల కన్వీనర్ అశోక్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు నరసప్ప, కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పంచాయతీలో వేలంపాటలు

**బనగానపల్లె, మార్చి27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోని దినపు సంత మార్కెట్, వాహానాల నిలుపుదల స్టాండ్, కబేళాలకు సంబంధించి గురువారం జిల్లా పంచాయతీ అధికారి బాలకృష్ణుడు ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు. వేలంపాటలకు పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ అధ్యక్షత వహించారు. 2025 ఏ ప్రిల్ నుండి 2026 మార్చి 31 వరకు నిర్వహించడం జరిగింది. దినపు సంత మార్కెట్ గంగమ్మ రూ.20.12లక్షలు, వాహానాల నిలుపుదల స్టాండ్ రామగోపాల్‌రెడ్డి రూ.20లక్షలు, కబేళాలకు సంబంధించి లలితమ్మ రూ.2లక్షలకు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యనిర్వహణాధికారి సతీష్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బురానుద్దీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాటదారులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజల పక్షాన.. ఎమ్మెల్యే విరుపాక్షి




**చిప్పగిరి, మార్చి, 27, ప్రభాతవార్త :** ప్రజలకు తోడుగా సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజల పక్షాన నిలబడి ప్రక్షాళన వినిపిస్తున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పనితీరు బేస్ అని, వైసిపి అధిష్టానంతో పాటు, వైసిపి పార్టీ ఇంటలిజెన్స్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి గెలుపొందినప్పటి నుండి ఆరు మండలాల్లో కలియతిరిగి ప్రజల పక్షాన నిలబడి ప్రజాగళం వినిపిస్తూ ప్రజలతో మమేకమై ప్రజల కోసం పనిచేస్తూ, అధికారం లేకపోయినప్పటికీ నిరసన తెలియజేస్తూ సమస్యలు పరిష్కార మార్గానికి తీసుకొస్తున్నట్లు నియోజక వర్గంలో పేర్కొంటున్నారు. దేవనకొండ మండలం లో యురేనియం తవ్వకాలు ప్రారంభించకుండా ప్రజలతో కలిసి ఆందోళన చేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేసి ప్రజల్లో మరింత స్థానం సంపాదించుకున్నట్లు అఖిలపక్ష నాయకులు పేర్కొంటున్నారు. అంతేగాక తుంగభద్ర జలాశయంలో గేటు ధ్వంసమై నీరు వృధాగా ప్రవహిస్తుంటే, రాష్ట్రంలోనే ఏ ఎమ్మెల్యే స్పందించకపోయిన, వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి స్పందించి అక్కడ బోర్డు అధికారులతో, ఇక్కడ కూటమి ప్రభుత్వంతోనూ పోరాటం చేసి, తక్షణమే ప్రజలతో కలిసి నిరసన తెలియజేసి యధావిధిగా గేటును ఏర్పాటు చేయించేంతవరకు కృషిచేసి శభాష్ ఎమ్మెల్యే విరుపాక్షి అని ప్రజల చేత మన్ననలు పొందాడు. ఏగ్రామానికి వెళ్లిన ఏ మండలానికి వెళ్లిన ప్రజలు వందల సంఖ్యలో పాల్గొని ఊరు గ్రామ చివర నుండి డబ్బులు వాయిద్యాలతో బాణసంచి పేలుస్తూ, శాలువా పులదండలతో ఊరేగిస్తూ, జై విరుపాక్ష అన్న జై జై విరుపాక్ష అన్న అంటూ, అభిమానాన్ని తెలియ జేస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే విరుపాక్షి మరింత ఉత్సాహంతో కూటమి ప్రభుత్వంలో వైసిపి ఎమ్మెల్యేగా ఆలూరులో నే, కాక ఉమ్మడి జిల్లాల్లో కలియ తిరుగుతూ, సమస్య ఉందంటే ప్రజల పక్షాన బాధితుల కు అండగా నిలబడి మనో ధైర్యాన్ని నింపి పరిష్కరించే దిశలో విరుపాక్షి ఎమ్మెల్యే పనిచేస్తున్నాడని నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విరుపాక్షి పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ మరింత ప్రజల్లో కెళ్ళి కూటమి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలియజేయాలని తెలియజేసినట్లు కూడా పార్టీ సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. ఈ గ్రామంలో దేవాలయాలు నిర్మించాలన్న వీరుపాక్షిని సహాయము అడిగితే కాదనకుండా తనకు తోచిన సహాయం చేసి ప్రజలకు దగ్గర కావడమే కాకుండా ఆ భగవంతుడు దైవ దీవెనలు కూడా మెండగా పొందుతున్నట్లు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## క్రిష్ణగిరి కోఆప్షన్ సభ్యుడు ఏకగ్రీవ ఎన్నిక

**క్రిష్ణగిరి, మార్చి27, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో గురువారం నిర్వహించిన మండల కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఏకగ్రీవం అయినది. మండలంలో 12 యం.పి.టి.సి స్థానాలు ఉండగా 11 యం.పి.టి.సి సభ్యులు వైసీపీ సభ్యులు ఉన్నారు. కోఆప్షన్ సభ్యుడిగా క్రిష్ణ గిరి గ్రామానికి చెందిన చిన్నషాలు నామినేషన్ దాఖలు చేశారు. ఎవ్వరు పోటీకి రాకపోవడంతో ఈయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రసోడింగ్ అధికారి వేణుగోపాల్ తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టరు నవ్య పాల్గోని ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన చిన్నషాలుకు ఎన్నికైన వినతి పత్రం అందజేశారు. అనంతరం అతనితో ప్రమాణం స్వీకారం చేయించారు. ఈఎన్నికల ఏర్పాట్లలో యం.పి.డి.ఓ మెహన్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రామస్వామి పాల్గోన్నారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మూలపెద్దమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన పాణ్యం సీఐ

**గడివేముల, మార్చి27, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన గడివేములలో భక్తులపాలిట కొంగు బంగారమై విరాజిల్లుతున్న శ్రీ మూల పెద్దమ్మ అమ్మవారి జాతర సందర్భంగా నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్లను పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, పాణ్యం ఎస్ఐ నరేంద్రకుమా రెడ్డి, గడివేముల ఏవ్ వెంకటేశ్వర్లు పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న క్యూలైన్లను, ఏర్పాట్లను పరిశీలించి, తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. జాతరకు విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, దేశం నరేంద్రరెడ్డి, షఫీ, చిన్నమాచర్ల, పోలీసు సిబ్బంది రామకృష్ణ, చెన్నయ్య, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు.

**: భారతీయ జనతా మహిళా మోర్చా నాయకురాలు నూర్జహాన్**

**ఆదోని మార్చి 27 ప్రభాతవార్త :**



రాయ నగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పై అణచిత వ్యాకలు చేయడం తగదని భారతీయ జనతా మహిళా మోర్చా నాయకురాలు నూర్జహాన్ అన్నారు గురువారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వం ఖాళీ చేస్తే ఎమ్మెల్యే పై ఎందుకు వృద్ధి అణిచిత వ్యాకలు చేస్తున్నారని వారికి కేటాయించిన స్థలాలలో వారు ఉంటే సరిపోతుందని ఎమ్మెల్యే డబ్బులు తీసుకున్నాడని అనడం మంచి పద్ధతి కాదని ఆడపడుచు పని ఉందని తలుపు తట్టితే పని చేసి పెట్టే రకమని అదే రాయ నగర్లో కళ్లులేని అమ్మాయిని ఇంటికి వెళ్లి పలికించిన మంచి మనసు ఆయనదని గతంలో ఏ ఎమ్మెల్యే అయినా ఇండ్లకు వెళ్లి పలకరించిన దాఖలాలు ఉన్నాయని ప్రశ్నించారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే ఒక్కరు కూడా అసెంబ్లీలో మాట్లాడలేదని. ఆదోని అభివృద్ధి అసెంబ్లీలో మాట్లాడాలని ఆదోని అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారని అన్నారు

## 38వ వార్డులో రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

**నంద్యాల టెక్కె, 27 మార్చి, ప్రభాతవార్త:**



నంద్యాల పట్టణం 38వ వార్డు పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో పేద ముస్లిం మహిళలకు రంజాన్‌తోఫా కిట్లను పంపిణీ చేశారు. 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెదేపా నాయకుడు ఎన్ఎండీ.ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా కిట్లు, చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు వార్డులో నెలకొన్న పలు సమస్యలను ఫయాజ్ దృష్టికి తీసుకెళ్లగా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలరు శ్యాంసుందర్‌లాల్, ఖలీల్, మున్నా, శ్రీకాంత్ నాయుడు, గోవిందనాయుడు, మహేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసీ గడువును పొడిగించాలి

**నంద్యాల టెక్కె, 27 మార్చి, ప్రభాతవార్త:**



రేషన్ కార్డుల ఈకేవైసీ గడువును మరో మూడునెలలు పొడిగించాలని, మార్చి 31లోగా ఈకేవైసీ చేయించు కోవాలని లబ్దిదారులను భయాందోళనకు గురి చేయడం తగదని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు అధికారులను కోరారు. నంద్యాల సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రంగనాయుడు మాట్లాడుతూ ఈకేవైసీ పేరుతో రేషన్‌కార్డులను కోత పెట్టాలని చూడడం సరికాదని కూటమి ప్రభుత్వంలో ఇంతవరకు ఒక్క కొత్త రేషన్ కార్డు మంజూరు చేయలేదన్నారు. గడువులోగా ఈకేవైసీ చేయించుకోపోతే రేషన్‌కార్డు రద్దు అవుతోందన్న ఉద్దేశ్యంతో లబ్ధిదారులు పనులు మానుకుని రేషన్‌షాపుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. రేషన్ కార్డు రద్దయితే రేషన్‌తోపాటు సంక్షేమ పథకాలు దూరం అవుతాయన్న భయంతో ప్రజలు ఉన్నారని వారికి భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో రేషన్ దుకాణం వద్ద, సచివాలయాల వద్ద ఈకేవైసీ చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించాలన్నారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ పాల్గొన్నారు.

## బీసీలు సామాజిక సేవలో ముందుండాలి



**కర్నూలు హాస్పిటల్, మార్చి 27, ప్రభాతవార్త:** బీసీలు సామాజిక సేవలో ముందుడాలని బీసీ రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మికాంతయ్య అన్నారు. గురువారం నగరంలోని బిర్లా కాపౌండ్ శశికాంత్ ప్లాజాలో బీసీ రిజర్వేషన్లపోరాట సమితి కార్యాలయంలో సామాజిక సేవారంగంలో సేవలు అందించిన కర్నూలు నగరానికి చెందిన చంద్రకళ బాయ్‌కి పాండిచ్చేరిలో యూనివర్సిటి వారు డాక్టరేట్ ఇవ్వడం సందర్భంగా బీసీ నేతలందరు చంద్రకళా బాయ్‌ని సన్మానించారు. పేదరిక నిరూ్మలనకు విద్యాభివృద్ధికి సమాజంలో అన్నివర్గాల ప్రజలకు ప్రతిఫలం ఆశించకుండా స్వచ్ఛందంగా సేవ చేస్తుంటే ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ బీసీ నేత గడ్డం రామకృష్ణ, సిహెచ్ మద్దయ్య, అయ్యన్న యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, బోయ శ్రీనివాసులు, ఉయ్యలవాడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరం ఆదర్శపాఠశాలలో స్కౌట్స్ గైడ్స్ యూనిట్ ప్రారంభం

**రుద్రవరం, మార్చి 27, ప్రభాతవార్త :** రుద్రవరం ఆదర్శపాఠశాల నందు గొప్ప సేవా ధృక్పథంతో దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు మండలానికి విశేష సేవలను అందించాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను విస్తరించామని ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు అన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ కోచ్ పిడి.శ్రీనివాసులు, అనురాధ ఆధ్వర్యంలో స్కౌట్ అండ్ గైడ్స్ విన్యాసాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కౌట్స్, గైడ్స్ సేవలను కొనియాడారు. సేవాధృక్పథంతో ముందుకు వెళ్తున్న ఈ సంస్థకు అత్యంత ప్రాముఖ్యత ఉందన్నారు. రుద్రవరం మండలంలోని ఆదర్శపాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు అన్ని రకాల సేవలపై అవగాహన తీసుకురావాలని సూచించారు. స్కౌట్ టీచర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో చిన్న నాటి నుంచే దేశభక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. మంచి పౌరులను తీర్చిదిద్దడానికి ఉపయోగపడే ఈ కార్యక్రమం మరింత విస్తరించాల్సిన అవసరముందన్నారు. గైడ్ టీచర్ అనురాధ మాట్లాడుతూ ఈ ఉద్యమ చరిత్రను వివరించారు. 1907లో కేవలం 20మందితో ప్రారంభమైన ఈ ఉద్యమం తర్వాత కాలంలో 174దేశాలకు విస్తరించిందని తెలిపారు. 1950 నవంబరు 7 నుంచి దేశంలోని వివిధ సంస్థలన్ని ఒకే గొడుగుక్రిందకు వచ్చి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటైందని చెప్పారు. జిల్లాలో కార్యకలాపాలు బాగా జరుగుతున్నాయన్నారు. భవిష్యత్‌లో అన్ని రకాల సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం కిరణ్‌కుమార్, సుధాకర్‌బాబు, ఖలీల్, చవాన్, విజయలక్ష్మి, జసాక్, రమణ, లలిత, జ్యోతి, ప్రియ, ఆఫీసు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయింపు

**– గ్రామాల్లో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**పెద్దకడుబూరు, మార్చి 27, ప్రభాతవార్త :**



మండలంలో ఆయా గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న, చిన్నతుంబళం హనుమంతులు మాట్లాడుతూ ఈ నెల 8నుండి 27వ తేదీ వరకు ప్రజాచైతన్య యాత్రను ఆయా గ్రామాల్లో చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని ఏ గ్రామంలో చూసినా ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండల కేంద్రంలో 30పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, పెద్దకడుబూరు నుండి బైచిగేరి వరకు అధ్వాన్నంగా తయారైన రోడ్డుకు మరమత్తులు చేపట్టాలన్నారు. మారుమూల గ్రామాలకు వెళ్లే రహదారులను బాగు చేసి ప్రజల ప్రణాలు కాపాడాలని కోరారు. బసలదొడ్డి, కంబలదిన్నె గ్రామాల్లో ఎస్ఎస్ ట్యాంకు ఏర్పాటు చేసి చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం తహశీల్దార్ గీతాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పర ఈరన్న, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌కో ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**కొలిమిగుండ్ల, మార్చి27, ప్రభాతవార్త:**




కొలిమిగుండ్ల మండల కేంద్రంలో గురువారం క్షయ వ్యాధి నిర్మూలన ప్రచార కార్యక్రమంలో భాగంగా కొలిమిగుండ్ల గ్రామంలో రామ్‌కో సిమెంట్ యాజమాన్యం వారు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 95మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు. రోగులకు రెండు నెలలకు సరిపడ మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన పలు జా గ్రత్తలను రోగులకు తెలియజేశారు. క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్‌కో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు, ప్రెసిడెంట్ అడ్మిన్ రామరాజు, మైన్స్ జీఎం అజ్మల్ అహమ్మద్ మరియు సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**గడివేముల, మార్చి27, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో గురువారంనాడు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూకేజీ విద్యార్థులు పాల్గొన్నారు. దాదాపు 180 మంది యూకేజీ విద్యార్థులు ప్రత్యేక దుస్తులు (రోబ్స్) ధరించి పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, ఏఓ రాఘవేంద్రరావు, క్లాస్ టీచర్‌ల చేతులమీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ముఖ్యమన్నారు. విద్యార్థులు రాబోయే కాలంలో పై తరగతుల్లో మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

**మంత్రాలయం, మార్చి 27, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని రెవిన్యూ అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వివరాల మేరకు గ్రామంలోని స.నం 164లో 1.14 ఎకరముల ప్రభుత్వ స్థలంవుంది. అయితే గ్రామానికి చెందిన కొంతమంది నివసించడానికి స్థలాలు లేకపోవడంతో గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. 2020 సం.లో మరోకొంతమందిఈ స్థలాన్ని ఆక్రమించి గుడిసెలు వేసుకోవడానికి ప్రయత్నించారు. అయితే రెవిన్యూ అధికారులు గుర్తించి ఈ స్థలంలో గుడిసెలు వేసుకోవడానికి లేదంటూ వారిని అడ్డుకున్నారు. కొంతమంది గ్రామస్తులు ఈ కేసు విషయంపై హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ ప్రభుత్వ భూమిలో ఎవరుకూడా నిర్మాణాలు చేపట్టకూడదని, వెంటనే ప్రభుత్వం ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. హైకోర్టు ఆదేశాల మేరకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఆదాము, మండల సర్వేయర్ అశోక్‌లు ప్రభుత్వ స్థలంవద్దకు వెళ్ళి ఈ స్థలాన్ని ఎవరూ ఆక్రమించరాదని, ఈ స్థలం ప్రభుత్వానికి చెందిన స్థలంఅని, ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేశారు. వీరివెంట విఆర్ఓ ప్రభాకర్ తదితరులుఉన్నారు.

## ఉప సర్పంచ్ ఎన్నికలో ఏకగ్రీవ ఎన్నిక

**గడివేముల, మార్చి27, ప్రభాతవార్త;** మండలంలోని పెసరవాయి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సాయిసుధ గతంలో రాజీనామా చేయడంతో ఉప సర్పంచ్ పదవి స్థానానికి ఖాళీ ఏర్పడింది. గురువారంనాడు జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యురాలు మంజుల వెంకటసుబ్బయ్య (వార్డు-2) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వార్డు-9 సభ్యురాలు కురువ తిరుమలమ్మ వీరిని ప్రతిపాదించగా వార్డు-4 సభ్యుడు ద్వారం శ్రీకాంత్‌రెడ్డి బలపరిచారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మహిధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి నాగేష్ పాల్గొన్నారు.

## నవోదయకు విద్యార్థి ఎంపిక

**– విద్యార్థిని అభినందించిన హరి నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు**

ఫోటో నం. 27 ఆదోనిలీగల్ 02. విద్యార్థ్ని అభినందిస్తున్న కోచింగ్ సెంటర్ నిర్వాహకులు

ఆదోనిలీగల్, మార్చి27, ప్రభాతవార్త; ఆదోని పట్టణంలో ఉన్న హరి నవోదయ మరియు గురుకుల కోచింగ్ సెంటర్‌లో విద్యార్థి ఎం.సంతోష్‌కుమార్ శిక్షణ పొంది, ఇటీవల జరిగిన రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం చాలా గర్వకారణమని నవోదయ మరియు గురుకుల డైరెక్టర్ హరికృష్ణ గురువారం తెలిపారు. మద్దికెర మండలం కీరవల్లి గ్రామంలో 8వ తరగతి వరకు విద్యార్థి చదువుకున్నాడని,. ఆదోని హరి నవోదయ కోచింగ్ సెంటర్ ద్వారా నవోదయకు ఎం.సంతోష్‌కుమార్ ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. కోచింగ్ సెంటర్ నిర్వాహకులు విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితులు మల్లికార్జున, శ్రీదేవి, చంద్రకాంత, ఖాదర్, రంగస్వామి, పావని, అమ్మమ్మ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, నరసింహులు, సలహాదారుడు కౌశల్య, చంద్రకళ, విద్యార్థులు పాల్గొన్నారు.


## తిమ్మాపురం చెరువు పూడిక తీయండి

**: టిడిపి నాయకుడు తిమ్మాపురం నాగిరెడ్డి**



**చిప్పగిరి, మార్చి, 27, ప్రభాతవార్త :** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చెరువు పూడికతీత వెంటనే తీయాలని ఆ గ్రామ టిడిపి నాయకుడు తిమ్మాపురం నాగిరెడ్డి ఇరిగేషన్ అధికారులను కోరారు. గురువారం చిప్పగిరిలో తిమ్మాపురం నాగిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం లో చెరువుకు పూడిక తీసినట్లు గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో కూడా చెరువుకు పూడికతీత తీయాలని ఇరిగేషన్ అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. వెంటనే సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు స్పందించి పూడిక తీయాలని కోరారు. పూడిక తీయాలని జిల్లా కలెక్టర్లు కూడా కోరుతున్నట్లు తెలిపారు.

## ఆళ్లగడ్డలో కుద్రపూజల కలకలం



**ఆళ్లగడ్డ, మార్చి 27, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప కాలనీ రెండో వీధిలో ఉమాదేవి అనే మహిళ గృహం వద్ద గురువారం ఎర్ర నీళ్ళు, అక్షింతలు కలిపి కొందరు వ్యక్తులు కుద్రపూజలు చేసినట్లు కాలనీ వాసులు అందోళన చెందారు. ఈసందర్భంగా బాధిత మహిళా ఉమాదేవి మాట్లాడుతూ తమ ఇంటి వద్ద గత రెండురోజుల క్రితం ఇదేమాదిరిగా పూజలు చేసి వెళ్లారని అన్నారు. మళ్లీ గురువారం కూడ గుర్తుతెలియని వ్యక్తులు పూజలు చేయడంతో తాము కుటుంబ సభ్యులతో సహా అందోళన చెందుతున్నట్లు తెలిపారు. తమ ఇంటిలో ఇద్దరు కోడళ్లు గర్భవతులు కావడంతో గిట్టని వ్యక్తులు ఎందుకిలా చేస్తున్నారో తమకు అర్థం కావడం లేదని బాధిత మహిళా ఉమాదేవి తెలిపారు. పోలీస్‌శాఖ అధికారులు స్పందించి క్షుద్రపూజలు చేస్తున్న వ్యక్తులను పసిగట్టి తమకు ఏ హాని జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు

**ఆళ్లగడ్డ, మార్చి 27, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఆర్టీసి డిపో మేనేజరు వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎస్ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈచలివేం ద్రం ప్రముఖ ఆర్థో వైద్యనిపుణులు డాక్టర్ లక్ష్మిరెడ్డి, కంటి వైద్యనిపుణులు డాక్టర్ చంద్రిక, డయాబెటిక్ స్పెషలిస్టు డాక్టర యశ్వంత్‌రెడ్డి ల సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ పూర్వం వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చిందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారని ప్రస్తుతం బాటలు లేవు బాటసారులు అన్నమాట లేకపోవడంతో ఆర్టీసి బస్టాండ్‌లో నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికులను బాటసారులుగా భావించి బస్టాండ్‌లో చలివేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం డిపో మేనేజర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డా.నరసింహారెడ్డి ఆధ్వర యంలో బస్టాండ్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈకార్య క్రమంలో ఆర్టీసి సిబ్బంది, కార్మికులు అప్తాల్మిక్ నిపుణుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది

**: ఏపిఎన్‌జిఓ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి**

**నందికొట్కూరుటౌన్, మార్చి 27, ప్రభాతవార్త :**



ఉద్యోగులను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, వారిని కనీసం సామాన్య పౌరులుగా కూడా గుర్తించలేదని, దీంతో ఉద్యోగులు అన్ని విధాలా సమస్యలు ఎదుర్కొన్నారని ఏపిఎన్‌జిఓ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎన్‌జిఓ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించి చెల్లించాల్సిన దాదాపు 25వేల కోట్ల రూపాయలను చెల్లించకుండా, వాటిని బకాయిలుగా మార్చి పక్కనబెట్టిందన్నారు. ఇందుకు బాధ్యులెవరన్నది అందరికీ తెలిసిందేనన్నారు. దీంతో గత ఎన్నికల్లో తమ నిర్ణయాన్ని తాము తీసుకుని, తాము ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నామన్నారు. తాము ఎవరికి ఓటు వేశామనేది కూటమి ప్రభుత్వానికి కూడా తెలుసన్నారు. ఉద్యోగుల విషయంలో రాజకీయ పార్టీలు అలసత్వం వహించరాదన్నారు. కూటమి ప్రభుత్వం అమలులోకి వచ్చాక ఉద్యోగులు ప్రతినెల ఒకటవ తేదీననే జీతం తీసుకుంటున్నారన్నారు. అదేవిధంగా ఇటీవల తమ రాష్ట్ర నాయకులు ఇచ్చిన వినతి మేరకు కూటమి ప్రభుత్వం 6,200కోట్లకు సంబంధించి ఒకేసారి జిపిఎఫ్, గ్రాట్యిటి, మెడికల్ రీఎంబర్స్‌మెంట్, సిపిఎస్ చందాకు సంబంధించి దాదాపు రూ.3,200 కోట్లు సిపిఎస్ ఉద్యోగులకు జమ చేయడం అభినందనీయమన్నారు. ఇది చాలా మంచి పరిణామం అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం తమ రాష్ట్ర అధ్యక్షుడు శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్‌లు సఫలీకృతులయ్యారన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ కార్యదర్శి కృష్ణుడు, జిల్లా సహాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కర్నూలు పట్టణ అధ్యక్షుడు కాశన్న, స్థానిక అధ్యక్షుడు రాముడు, కార్యదర్శి సత్యనారాయణ, తాలుకా ఉపాధ్యక్షులు రాజశేఖర్, వరలక్ష్మి, ఉమెన్ అర్గనైజర్ సెక్రటరీ వెంకటలత, జాయింట్ సెక్రటరీలు చంచన్న, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## లింగాల జడ్పీహెచ్ హైస్కూల్‌కు వాటర్ ఫ్యూరిఫైర్ పంపిణి

**పాములపాడు (రూరల్), మార్చి 27, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం లింగాల జడ్పీహెచ్ హైస్కూల్ జై హనుమాన్ ట్రేడర్స్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభాత్ అగ్రి బయోటెక్ వారు వాటర్ ఫ్యూరిఫైర్ పంపిణి చేశారు. ఈసందర్భంగా పంపిణి ఎస్ఓ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు శుద్దజల నీటిని తాగేందుకు కంపెనీ నుండి సహకారం అందించినట్లు తెలిపారు. మునుముందు విదా ్యర్థులకు మరింత సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకర్‌రెడ్డి కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో ఎఫ్ఏ వెంకటేష్, ఉపాధ్యాయులు రైతులు పాల్గొన్నారు.

## బీసీలను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**పాములపాడు (రూరల్), మార్చి 27, ప్రభాతవార్త:** బీసీలను ఎస్సీ జాబితాలో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి వేంపెంట రాంబాబు డిమాండ్ చేశారు. ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నందికోట్కూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా బి నాగలింగమయ్యను నియమించినట్లు తెలిపారు. అణగారి వర్గాల బీసీ కులాల సంక్షేమం కోసం ఏళ్లుగా బీసీ సంక్షేమ సంఘంలో పనిచేస్తున్న నాగ లింగమయ్యను కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఆ సంఘం జిల్లా కన్వీనర్ ఆర్ఎస్ఆర్ గోపాల్ మాట్లాడుతూ బీసీల కుల గణన చేపట్టాలని బీసీలకు భద్రత కల్పించాలని వారి హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు ఆర్ మురళీమోహన్, మండల కార్యదర్శి రాంమోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సంతమార్కెట్ వేలం పాటలు

**రుద్రవరం, మార్చి 27, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన రుద్ర వరం మేజర్ గ్రామపంచా యతీ సంతమార్కెట్, దిన మారక్కెట్, కబేళా మార్కెట్ వేలంపాటలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. గ్రామసర్పంచ్ బైరే విజయలక్ష్మి ఆధ్వర్యంలో నంద్యాల డిఎల్‌పిఓ రాంబాబు అధ్యక్షతన ఇఓ సుబ్బారావు ఈ వేలంపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ రాంబాబు మాట్లాడుతూ వారపుసంతమార్కెట్, దినసరి మార్కెట్, కబేళా మార్కెట్‌ల వేలం పాటలు నిర్వహించామన్నారు. ఈ వేలం పాటలందు వారపుసంతమార్కెట్ రూ.8,05,000, దినసరిమార్కెట్ రూ. 4,65,000 మబ్బునరసింహులు వేలంపాటలో దక్కించుకోగా, కబేళా వేలంపాటను చౌడయ్య రూ.9వేలకు దక్కించుకున్నారు. గత ఏడాది కంటె ఈ ఏడాది రూ.3,200 ఆదాయం తగ్గిందని ఇఓ తెలిపారు. వేలంపాటలందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ శిరువెళ్ల ఎస్ఐ చిన్నపీరయ్యయాదవ్, రుద్రవరం ఏఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, కానిస్టేబుళ్లు మద్దిలేటిరెడ్డి, శ్రీనివాసులు పోలీసుబందోబస్తు నిర్వహించారు. ఈ వేలంపాటల్లో సచివాలయసిబ్బంది, వేలంపాట దారులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, Narsepalli Venkata Ramana Alias M Venkata Ramana S/o Narsepalli Bala Ganganna R/o 6/138, Pendekanti Nagar, Sanjamala, Kurnool, Andhra Pradesh - 518165 have changed my name to Narsepalli Venkata Ramana.
(Ro.No.48226)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# వైసిపివి.. దిగజారుడు రాజకీయాలు

**: ఘర్షణలకు ఆజ్యం పోస్తే సహించేది లేదు**

**: పొలం విషయం పార్టీకి ఎలాంటి సంబంధం లేదు-టిడిపి**



**జూపాడుబంగ్లా, మార్చి 27, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేక వైసిపి నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వరరెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు పిక్కిలి శ్రీనివాసులు మండి పడ్డారు. జూపాడుబంగ్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం టిడిపి నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 80 బన్నూరు గ్రామ పొలిమేరలో మంగళవారం జరిగిన గొడువకు టిడిపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, అది కేవలం వ్యక్తిగతం అన్నారు. 30 ఏళ్ల తరువాత మా పూర్వీకులది పొలం అని, సర్వేనెబంర్లు 769 ఐ,769జె లలో 21.50 ఎకరాల భూమిలో జరుగుతున్న రీ సర్వేను అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుందన్నారు. ఇంత కాలం పొలం గుర్తుకు రాని వైసిపి నాయకులకు ఇప్పుడే గుర్తుకు రావడమంటే ఇది కేవల టిడిపి పార్టీపై బురద జల్లేందుకు, వైసిపి నాయకులు రాజకీయ ఉనికి కాపాడుకు నేందుకు గ్రామాల్లో ప్రజలను రెచ్చగొడు తున్నారని ఆరోపించారు. లింగాపురం గ్రామ సర్పంచ్ నాగర్జునరెడ్డి రాజకీయ స్వార్థంతో టిడిపి పై బురద జల్లేందుకోసం బుడగ జంగాల కులానికి చెందిన వారి పొలం వద్దకు ఒక ట్రాక్టర్, రెండు ఆటోల, జీపుతోపాటు కట్టెలు, రాడ్లు తీసుకుని దాదాపు 100 మందితో దాడికి యత్నించ డంతో బుడగజగాలలు తిరగబడ్డారన్నార న్నారు. 2004 సంవత్సరంలో జంగాల కులానికి చెందిన మోతే కమల, నారమ్మ,సుంకమ్మ, వెంకటమ్మ, కాశమ్మలకు అప్పటి తహాశీల్థార్ రెవెన్యూ రికార్డుల ఆ ధారంగా డి పట్టాలు మంజూరు చేశార న్నారన్నారు. అప్పటి నుండి వారు పొలాన్ని సాగుచేసుకుంటూ అందులో బోరు బావులు తవ్వడం, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. దీంతో పాటుగా ఆన్‌లైన్లో లబ్దిదారుల పేర్లు నమోదు చేశారని, బ్యాంకులలో వారికి పంట రుణాలు మంజూరు కావడం జరిగిందన్నారు. పొలం విషయంలో గొడువలకు పోకుండా మీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించ వచ్చని, లేదా కోర్టుకెళ్లాలి గాని అనవసరంగా టిడిపి పార్టీని విమర్శిస్తే సహించేదని లేదని వారు హెచ్చరించారు. నంద్యాల టిడిపి ఇన్‌చార్జ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు నిరంతరం నియోజక వర్గం అభివ ృద్ధికి క ృషి చేస్తూంటే చూసి ఓర్వలేక వైసిపి నాయకులు వ్యక్తిగత విషయాలకు రాజకీయ రంగు పులిమి టిడిపిపై నెపం మోపాలని చూసారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైన వైసిపి నాయకులు నీచరాజకీయాలు మానుకోకపోతే ప్రజలు తరిమే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రజల్లో వైసిపి పార్టీపై నమ్మకం పోయిందని వారు విమర్శించారు. ప్రజలకు సేవ చేయడం అలవాటు చేసుకోండని..కుట్రకుళ్లు రాజకీయాలు మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,మందడి నారాయణ రెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,నాగిరెడ్డి, జంగాల పెద్దన్న,క ృష్ణారెడ్డి, రవికాంత్, శివరామిరెడ్డి, హనుమంతరెడ్డి, సర్పంచ్ బాలమద్దిలేటి, రాముడు,రవియాదవ్, రామ్మోహన్‌రెడ్డి, దేవసాయం తదితరులు పాల్గొన్నారు.

# మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది**

**: గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యం లో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆదోని కార్యక్రమం**



**ఆదోని మార్చి 27 ప్రభాతవార్త :** పట్టణంలోనీ కోర్టు మరియు ఎమ్మార్వో ఆఫీస్ వెనుక భాగంలోనీ పరిధిలో గల ప్రాంతంలో గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆదోని. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గుడిసె ఆది కృష్ణమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో గుడిసె ఆధి కృష్ణమ్మ తో పాటు ప్రతి ఒక్కరు కూడా ఎంత ఉత్సాహంగా పాల్గొని కోర్టు పరిధిలో ఉన్నటువంటి పరిసరాలను చాలా చెత్త చెదారం తో నిండిపోయి ఉన్నాయి. ఇలాంటి వాతావరణం టౌన్ లో చాలా చోట్ల ఉన్నాయి. అందరం కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మన ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఎవరో వచ్చి ఏదో చేస్తారని మనం వాటిని పట్టించుకోకుండా ఉండకూడదు అని కృష్ణమ్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమానికి గత జనవరి 19వ తారీఖున శ్రీకారం చుట్టడం జరిగింది. ఆ రోజు నుంచి ఇప్పటివరకు అనేక గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. పరిసరాలను పరిశుభ్రంగా చేస్తూ సమాజంలో చైతన్యం తీసుకుని వచ్చే ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపీపీ మురళి, ఎక్స్ కౌన్సిలర్ మారుతి, బైచిగేరి ఓంకార్, సాదిక్ వలి, కపటి మహదేవ, మునిస్వామి, చంద్ర వెంకటేష్ పురుషోత్తం కుప్పగల్లు హనుమంతు ఆంజనేయులు బాబురావు పరమేష్ ఆటో రెడ్డి ఖాసీం అశోక్ రామంజి రాజు ఈరసింగ్ మల్లయ్య సవారి సుంకన్న ఎల్లప్ప లక్ష్మీనారాయణ నాగరాజు విజయ్ చిరంజీవి పెద్ద చిట్టి రంగన్న రామకృష్ణ రాఘవేంద్ర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టిడిపి మండల నాయకుడు గోవిందుకు మాతృవియోగం

**– రాయపాటి అచ్చమ్మ మృతికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, పలువురి నాయకుల నివాళి**



**పాములపాడు (రూరల్), మార్చి 27, ప్రభాతవార్తః**

పాములపాడు గ్రామానికి టిడిపి మండల నాయకులు రాయపాటి గోవిందు తల్లి అచ్చమ్మ (95) గురువారం మృతిచెందారు విషయం తెలుసుకున్న నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తాలూక టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి అచ్చమ్మ మృతదేహా నికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గోవిందు కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తపరిచారు. రాయపాటి అచ్చమ్మ మృతికి మండల, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, వివిధ పార్టీల నాయ కులు తిమ్మారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, జనార్థన్‌రెడ్డి, చంద్రశేఖర్, కురు వ యల్లయ్య, జీఎం రవి, ఆర్‌ఎస్‌ఆర్ గోపాల్, మధుసూధన్‌రావు, కోట్ల నాగేశ్వర్‌రెడ్డి, కురువ రమేష్, పూసల కృష్ణయ్య, సర్పంచ్ మేకల భాగ్యమ్మ, భాస్కర్ తదితరులు నివాళ్లు అర్పించారు.

## 50 శాతం వడ్డీ రాయితీకి విశేష స్పందన

**–రెండు రోజుల్లో రూ.3.80 కోట్ల పన్ను వసూళ్లు**

**కర్నూలు మున్సిపల్, మార్చి 27, ప్రభాతవార్తః**

రాష్ట్ర ప్రభుత్వం అస్తిపన్నుపై వన్‌టైమ్ సెటిల్మెంట్‌కు కల్పించిన 50శాతం వడ్డీ రాయితీ అవకాశానికి నగర ప్రజలు పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకున్నారు. గడిచిన రెండు రోజులుగా నగర ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ వెల్లడించారు. ఈమేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. అస్తిపన్ను మొత్తం రూ.66.39 కోట్లు వసూలు అవ్వగా కేవలం బుధ, గురువారాల్లో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, తాగునీటి కొళాయిల చార్జీలు రూ.4 కోట్లు వసూలైందన్నారు. జనవరి 19 నుండి మార్చి 24 వరకు విస్తృతంగా నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ ద్వారా రూ.15.58 కోట్లు వసూలు చేశామని 50 శాతం రాయితీ రెండు రోజుల్లో రూ.3.80 కోట్లు వసూలు అవ్వడం సరికొత్త రికార్డు నమోద చేసిందన్నారు. పన్ను చెల్లింపునకు ప్రజలు నగరపాలక కార్యాలయానికి కాకుండా ఇంటినుంచైనా చెల్లించవచ్చని, స్థానిక సచివాలయం, ప్రత్యేక కౌంటర్లు, మీసేవా, అన్‌లైన్ కేంద్రాల్లో సైతం పన్నులను చెల్లించవచ్చని అదనపు కమిషనర్ సూచించారు.

## విద్యార్థి రంజిత్‌కుమార్ ఆకస్మిక మృతి

**తుగ్గలి,మార్చి 27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిద తరగతి చదువుతున్న రంజిత్ కుమార్ అకస్మికంగా మృతి చెందాడు, గురువారం కడుపునొప్పి అని తల్లిదండ్రులకు తెలుపడంతో వారు చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్ళారు. అయితే చికిత్స పొందుతు ఆస్పత్రిలో విద్యార్థి మృతి చెందాడు. దీంతో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు బాబురావు, వ్యాయామోపాధ్యాయుడు చందునాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు రంజిత్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళీలు అర్పించారు. అనంతరం రూ,10వేలు ఆర్థిక సహాయాన్ని విద్యార్థి తల్లిదండ్రులకు అందజేశారు.

## నూతన ఎస్ఐగా సురేష్



**చాగలమర్రి, మార్చి 27, ప్రభాతవార్త**

చాగలమర్రి పోలీస్‌స్టేషన్‌కు అటాచ్డ్ ఎస్ఐ సురేష్‌ను ఉన్నతాధికారులు నియమించారు. ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎస్ఐగా పనిచేస్తున్న రమేష్‌రెడ్డిని గత ఏడాది డిసెంబరులో చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. దీంతో విఆర్‌లో ఉన్న సురేష్‌ను చాగలమర్రికి అటాచ్డ్ ఎస్ఐగా నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల సహకారంతో మండలంలో శాంతిభద్రతలను కాపాడుతానన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలను అణచివేస్తామన్నారు. ఎట్టకేలకు మూడునెలల తర్వాత చాగలమర్రి పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐని ఉన్నతాధికారులు నియమించారు.

## స్వచ్ఛతలో ర్యాంకు సాధించేందుకు సహకరించండి

**– నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, మార్చి 27, ప్రభాతవార్తః**

స్వచ్ఛతలో దేశంలోనే మొదటి ర్యాంకు సాధించేందుకు నగర ప్రజలు తమ సహకారం అదించేంచాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నగరాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య సి ్థతిగతులపై మదింపు జరిపి ర్యాంకులు ప్రకటిస్తుందని కర్నూలు ప్రారంభంలో 22 ర్యాంకులో ఉండగా నగర ప్రజల సహకారంతో గత సంవత ్సరం 32వ ర్యాంకు సాదించిందన్నారు. సింగిల్ డిజిట్ ర్యాంకు సాధించేందుకు నగరంలోని ప్రతి పౌరుడి సహకారం చాల అవసరం ఉందన్నారు. కర్నూలునగర ర్యాంకును జాతీయస్థాయిలో అగ్రగామిగా నిలబెట్టెందుకు ప్రతి పౌరుడు ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాలని కమిషనర్ కోరారు.

# అత్యాచారానికి గురైన బాధితులకు సత్వరన్యాయం అందించండి

**– జిల్లా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్**

**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**




షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అతా ్యచారాలు చోటు చేసుకుంటే బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిలా ్ల జాయింటుకలెక్టరు విష్ణుచరణ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో జిల్లా విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా జాయింటుకలెక్టర్, అడిషనల్ ఎస్‌పి యుగంధర్‌బాబు, డిఆర్‌ఓ రామునాయక్, సాంఘికసంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు బాలనాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్‌బాబు, రమేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, నాగనవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి నుంచి 20కేసులు నమోదు అయ్యాయన్నారు. 2022 ఏప్రిల్ నుంచి డిసెంబరు 2024వరకు 272 కేసులు నమోదు కాగా 440మంది బాధితులకు రూ.5.82కోట్లు అందజేశామన్నారు. ఈ ఏడాది నేటివరకు 20కేసులు నమోదు కాగా 59మంది బాధితులకు రూ.10,61,000 అందజేశామన్నారు. నంద్యాలలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జాయింటుకలెక్టరు ఆదేశించారు. జిల్లా ఎఎస్‌పి యుగంధర్‌బాబు మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార కేసులను క్లియర్ చేశామన్నారు. నిజనిర్ధారణ కేసులకు శిక్షపడితే కేసులు తగ్గుముఖం పడతాయని ఎఎస్‌పి తెలిపారు. ఇదిలా ఉండగా దేవాలయాల్లో సఫాయి కర్మచారులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులను ఏర్పాటుచేయాలని జాయింటు కలెక్టరు ఆదేశించారు.

## 4 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలం పాట

**– నగరపాలకకు రూ.16.03 లక్షల ఆదాయం**

**– అనివార్యకారణాలతో రెండు ప్రదేశాల వేలం పాట వాయిదా**



**కర్నూలు మున్సిపల్, మార్చి 27, ప్రభాతవార్తః**

నగరంలో వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలకు నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో గురువారం బహిరంగ వేలం పాట నిర ్వహించారు. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్‌కాలనీలో కౌన్సిల్ హాల్‌లో ప్రశాంతంగా వేలం పాటలు ముగిశాయి. మొత్తం 6 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించాల్సి ఉండగా అనివార్యకారణాల వల్ల రెండింటికి వాయిదా పడ్డాయి. వినాయకఘాట్ పార్కింగ్ ప్రదేశానికి ఏవరు పాటపాడడానికి ముందుకురాకపోగా నగర పాలక సంస్థ కార్యాలయంలో పార్కింగ్ ప్రదేశానికి అనివార్యకారణాలతో వాయిదా వేశారు. మిగిలిన నాలుగు పార్కింగ్ ప్రదేశాల వేలం పాట ద్వారా నగరపాలకకు రూ.16.03 లక్షల ఆదాయం సమకూరింది. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తిప్పన్న, ఖలీల్, సుహైల్, డిపిఓ వినోద్, వందన తదితరులు పాల్గొన్నారు. పార్కింగ్ ప్రదేశాలను దక్కించుకున్న లీజుదారులుః కింగ్ మార్కెట్, కూరగాయాల మార్కెట్ ప్రదేశానికి ధరవత్తు రూ.6.35 లక్షలు నిర్ణయించగా అత్యధికంగా పాటపాడి జిఎండి ఖాజిం ఉశేన్ రూ.6.80 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నరు. కింగ్‌మార్కెట్ పక్కనున్న చేపల మార్కెట్ పార్కింగ్ ప్రదేశానికి ధరావత్తుకు రూ.1.35 లక్షలు నిర్ణయించగా అత్యధికంగా పాటపాడి టీజీ రమేష్ బాబు రూ.1.45 లక్షలతో దక్కించుకున్నారు. కిట్స్ వరల్డ్ పార్కింగ్ ప్రదేశానికి ధరావత్ రూ.3.95 లక్షలు నిర్ణయించగా అత్యధికంగా పాటపాడి వై రాంచరణ్ రూ.4.15 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు. శ్రీనివాస క్లాత్ మార్కెట్ వద్ద పార్కింగ్ ప్రదేశానికి ధరావత్ రూ.3.24 లక్షలు నిర్ణయించగా అత్యధికంగా పాటపాడి వై రాంచరణ్ రూ.3.63 లక్షలతో పార్కింగ్ ప్రదేశాన్ని దక్కించుకున్నారు.

## ప్రభుత్వం జొన్నలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**– జెసికి వినతిపత్రం అందజేసిన రైతులు**



**నంద్యాల, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాలో రైతులు విస్తృతంగా జొన్న సాగుచేసినా బహిరంగమార్కెట్లో మద్దతు ధర కంటె తక్కువగా ఉండటం వల్ల ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, నంద్యాల జిల్లా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం పాణ్యం, గడివేముల, గోస్పాడు మండల రైతులతో కలసి జెసికి వినతిపత్రం అందజేశారు. జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయాలని జిలా ్ల ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తామని చెప్పి మూడు వారాలు గడిచినా సేకరణ ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కల్లాలలోనే ఉంచుకున్నారన్నారు. ప్రస్తుతం అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు నష్టపోకుండ కొనుగోలుకేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని సేకరించాలని జెసిని కోరారు. ఈ సందర్భంగా జాయింటుకలెక్టరు మాట్లాడుతూ జొన్నల సేకరణకు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వచ్చే వారం నుంచి జొన్నల సేకరణ కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. అంతవరకు రైతులు వర్షాల నుంచి తమ ధాన్యాన్ని కాపాడుకోవాలని జెసి సూచించారు. జాయింటు కలెక్టరును కలిసిన వారిలో గడివేముల మండలం గడిగరేవుల సర్పంచ్ హరినాథరెడ్డి, బలపనూరు మురళీధర్‌రెడ్డి, యాళ్లూరు గ్రామం పి.దశరథరామిరెడ్డి పాణ్యం, గడివేముల, గోస్పాడు మండలాల రైతులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి ఎంపిపిగా.. దేశాయి లక్ష్మీదేవమ్మ ఎన్నిక

**- వైకాపాకు చెందిన 14 మంది ఎంపిటిసిలు దేశాయి లక్ష్మీదేవమ్మకే మద్దతు ప్రకటించడంతో ఏకగ్రీవమైన ఎంపిపి స్థానం..**

**- వెల్దుర్తి ఎంపిప ఎన్నికలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య..**



ఫైల్ ఫోటో

**వెల్దుర్తి,మార్చి27,ప్రభాతవార్త**

వెల్దుర్తి ఎంపిపిగా లక్ష్మీనగరం ఎంపిటిసి సభ్యురాలు దేశాయి లక్ష్మీదేవమ్మ ఎన్నికయ్యారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారి తులసిదేవి,ఎంపిడిఓ సుహాసినమ్మతో కలిసి ఎన్నికల ప్రక్రియను గురువారం నిర్వహించారు.వైకాపాకు చెందిన 14 మంది ఎంపిటిసిలు,కో-ఆప్షన్ సభ్యులు,విప్ హాజరు కాగా ప్రిసైడింగ్ అధికారి మాట్లాడుతూ ఇదివరకు ఎంపిపిగా ఉన్న బొమ్మన సరళ రాజీనామా చేయడంతో ఎంపిపికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నామన్నారు.ఎన్నికల కమీషన్ ఇచ్చిన సమయం ప్రకారం ఎన్నికలను నిర్వహించారు. తెదేపాకు చెందిన ముగ్గురు ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు.హాజరైన 14 మంది ఎంపిటిసిలు లక్ష్మీనగరం ఎంపిటిసి దేశాయి లక్ష్మీదేవమ్మను ఎంపిపిగా ఎన్నుకుంటున్నట్లు చేతులు ఎత్తడంతో ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది.ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు ఎన్నికల పరిశీలకులు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య హాజరై ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.ఎన్నిక ప్రక్రియ పూర్తి కావడంతో జెసి చేతుల మీదుగా పిఓ తులసిదేవి ఎంపిపిగా ఎన్నికైన దేశాయ లక్ష్మీదేవమ్మకు డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు.అనంతరం ఎంపిపి గదిలో ఎంపిపిగా ఎన్నికైన లక్ష్మీదేవమ్మను ఎంపిటిసిలు,పత్తికొండ నియోజకవర్గ వైకాపా యూత్ విభాగం అధ్యక్షులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డితో పాటు మండల వై కాపా నాయకులు మర్యాదపూర ్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**–ఎంపిపి ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పాధాభివందనాలు తెలుపుతున్నాం : మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి..**

తన తల్లి దేశాయి లక్ష్మీదేవమ్మ ఎన్నికకు సహకరించిన ఎంపిటిసి సభ్యులు,వైకాపా నాయకులకు పేరు పేరున ధన ్యవాదాలు తెలుపుతున్నామని మాజీ జడ్పీటిసి దేశాయ సమీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు.స్థానిక వైకాపా కార్యాలయంలో గురువారం ఆయన మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,మండల వైకాపా నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. పత్తికొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆదేశాల మేరకు ఎంపిపి ఎన్నికలు సజావుగా సాగాయన్నారు.పార్టీ కార్యక్రమాలను సమిష్టిగా నిర్వహిస్తామని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి తెలిపారు.వైకాపా కార్యకర్తకు ఏ సమస్య వచ్చిన కలిసికట్టుగా ఉండి పరిష్కరిస్తామన్నారు.పార్టీ అభివృద్ధికి పాటుపడతామన్నారు.




ఫైల్ ఫోటో

## జిప్లస్ టూ నిర్మాణాలకు కుడా అనుమతులు తీసుకోవాలి

**– కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**– మంత్రాలయంలో అక్రమ నిర్మాణాలు పరిశీలన**



**మంత్రాలయం,మార్చి 27,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో జిప్లస్ టూ భవనాల నిర్మాణాలకు కుడా(కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) అనుమతులు తప్పకుండా ఉండాలని కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం మంత్రాలయంలో కుడా అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను పరిశీలించారు.ప ంచాయతీ అధికారులతో వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమంత్రాలయంలో విచ్చలవిడిగా కుడా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేశారన్నారు. జిప్లస్‌టూ వరకు పంచాయతీ అనుమతులు తీసుకొని ఐదు,ఆరు అంతస్తుల వరకు లాడ్జ్ నిర్మాణాలు చేపట్టారన్నారు.ఈ భవనాలకు కనీసం వాహనాల పార్కింగ్ సౌకర్యం,ఫైర్ ఫెసిలిటీ, రవాణా సౌకర్యాలు లేకుండా ఇరుకు రోడ్డులో ఈ భవనాలను చేపట్టారన్నారు. గత ప్రభుత్వం హయాంలో విచ్చలవిడిగా అనుమతులు లేని నిర్మాణాలు చేశారన్నారు.ప్రభుత్వానికి ఆదాయం రావాలంటే తప్పకుండా కుడా అనుమతులు తీసుకొని చలానా కట్టి నిర్మాణాలు చేపట్టాలన్నారు.అదేవిధంగాకొంతమంది సొంత గృహాలను లాడ్జ్‌లుగా చేసి స్టేహోం పేరుతో కొత్త వా ్యపారానికి తెర తీశారన్నారు.కావున స్టేహోంలకు కూడా ఎటువంటి అనుమతులు లేవన్నారు.త్వరలోనే మంత్రాలయంలో లాడ్జ్‌ల యజమానులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి విధివిధానాలు తెలియజేస్తామన్నారు. చాలామందికి వీటిపై నోటీసులు ఇచ్చామన్నారు.ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే విద్యుత్,నీటిసౌకర్యం నిలిని వేయడంతో పాటు లాడ్జ్‌లను సీజ్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ ఆఫీసర్ విజయ్‌భాస్కర్,డిఈ గోపాలకృష్ణ,ఈఓ నాగరాజు,ఎస్ఐ శివాంజిల్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి రూ.3కోట్ల నిధులు మంజూరు...!

**: రింగ్ రోడ్డుకు సర్వే పనులు ప్రారంభం**

**: మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు రాకతో పట్టణ రూపురేఖలు**

**: ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో నిధులు మంజూరు**





**ఆత్మకూరు,మార్చి27,ప్రభాతవార్త:** పట్టణాని అభివృద్ధి దిశగా ఆత్మకూరు పురపాలక సంఘంలో ఔటర్ రింగు రోడ్డు సర్వే పనులను గురువారం మున్సిపల్ అధికారులు చేపట్టారు. గతంలో కేజీరోడ్డు రహదారి నుంచి పాతబస్టాండ్ తిక్కయ్యస్వామి దర్గా, గాందీ పార్కు, అమ్మవారి శాల నంద్యాల టర్నింగ్ మీదుగా రింగ్ రోడ్డు వేసేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి చొరవతో పట్టణ అభివృద్ధికి రూ.3కోట్లతో నిధులు మంజూరు కావడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.. పట్టణ ప్రణాళికలో భాగంగా మాస్టర్ ప్లాన్‌తో ఔటర్ రింగు రోడ్డు పనులను త్వరలోనే చేపడుతామని వివరించారు. కాంట్రాక్టర్ ద్వారా టెండరులు వేసి త్వరలోనే పనులను చేపట్టే విదంగా చొరవ తీసుకుంటామని వివరించారు. ఈ పనులకు పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞాప్తి చేశారు. త్వరలోనే జరగబోయో అభివృద్ధికి పట్టణ ప్రజలు మరోసారి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన జిల్లా జడ్జి



**పత్తికొండ,మార్చి 27,ప్రభాతవార్త:**

పట్టణంలోని సబ్‌జైల్‌ను జిల్లా జడ్జి జి.కబర్డీ, జిల్లా న్యాయసేవ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేద్రి అకస్మిక తనిఖీ చేశారు. సబ్‌జైల్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు అలాగుఏ రికార్డులను, ముద్దాయిలకు మెను ప్రకారం నాణ్యమైన ఆహారం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేని వారికి ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. వెంకటేశ్వర్లు, పారలీగల్ అడ్వకేట్ బి.నగేష్, సబ్‌జైల్ సూపరిన్‌డెంట్ జి.వెంకటయ్య సిబ్బంది పాల్గొన్నారు.